

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 10 నవంబర్ 2025 పేజీలు 8




# ఈ-కేవైసీ ఉంటేనే రేషన్!

## ఆరు నెలలు రేషన్ తీసుకోకుంటే తొలగింపు..

**మేజర్ న్యూస్, నల్లగొండ ప్రతినిధిః**
ఆహార భద్రత పథకంలో భాగంగా ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ దుకాణాల ద్వారా ప్రతి నెలా బియ్యం పంపిణీ చేస్తోంది. కానీ కొందరు కార్డులున్నా తీసుకోని వారున్నారు. ఇందులో అనర్హులను గుర్తించేందుకు ఇప్పటికే ప్రభుత్వం వివిధ మార్గాల ద్వారా సర్వే చేయిస్తోంది. లబ్ధిదారులు ఈకేవైసీ చేయించుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటివరకు దాదాపు 75శాతం మాత్రమే ఈ-కేవైసీ చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

### ఆరు నెలలు తీసుకోకుంటే తొలగింపు..

వరుసగా ఆరునెలల వరకు బియ్యం తీసుకోని లబ్ధిదారులను గుర్తించి వారికి సంబంధించిన కోటాను తర్వాత నెల నుంచి తగ్గించడమో లేదా రేషన్ కార్డు నుంచి పేరు తొలగించడం లాంటి చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. వ్యక్తులు ఎవరైనా చనిపోతే ఆ పేరును తొలగించకుంటే కోటా అలాగే వస్తోంది. ఈ విషయంలో అనర్హులు తీసుకుంటున్నట్లు గుర్తించిన ప్రభుత్వం ఈకేవైసీని తప్పనిసరి చేసింది. కొత్త రేషన్ కార్డులు పొందిన కుటుంబాలు కూడా తప్పనిసరి చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రేషన్ దుకాణాల్లోని ఈ-పోస్ యంత్రంలో కార్డు నంబరు నమోదు చేసి సదరు లబ్ధిదారుడి ఆధార్ నంబర్ ఎంటర్ చేయగానే పేరు వస్తుంది. అనంతరం వేలిముద్రను వేస్తే ప్రక్రియ పూర్తవుతుంది.

### అందరూ చేయించుకోవాలి..

రేషన్ కార్డు పొందిన కుటుంబంలోని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాల్సిందే. లేని పక్షంలో ఆరునెలల తర్వాత బియ్యం కోటా తగ్గించి సరఫరా చేస్తాం. లేదా కార్డు నుంచి లబ్ధిదారుడి పేరు పూర్తిగా తొలగిస్తాం. ఈ విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని పౌరసరఫరాల అధికారులు చెబుతున్నారు.

## యాదగిరిగుట్ట ఆలయానికి
# పోటెత్తిన భక్తులు





**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః**
కార్తీక మాసం ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవ స్థానానికి భక్తులు పోటెత్తారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. శివాలయం, కార్తీక దీపారాధన, వ్రత మండపాలతో పాటు కొండపై ఎక్కడ చూసినా భక్తుల సందడే కనిపించింది. కల్యాణకట్ట, పార్కింగ్ ఏరియా, బస్ బే, దర్శన, ప్రసాద క్యూలైన్లు రద్దీగా మారాయి. దీంతో స్వామివారి దర్శనానికి 3గంటలు. స్పెషల్ దర్శనానికి రెండు గంటలకుపైగా సమయం.యాదగిరిగుట్ట కార్తీ కశోభ సంతరించుకుంది. భక్తులు కార్తీక దీపాలు వెలిగించుకోవడానికి కొండపైన ప్రధానాలయ ప్రాంగణం, శివాలయం, విష్ణుపుష్కరిణి, కొండ కింద వ్రత మండపం.లక్ష్మీపుష్కరిణి వద్ద దీపా రాధన స్టాళ్లు ఏర్పాటు చేశారు. భక్తులు కుటుంబ సమేతంగా కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

# సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

## ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**
పాత్రికేయ వృత్తి ఎంతో ఉత్కృష్టమైనదని, సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని సమాచారహక్కు (ఆర్ టీ ఐ) కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లో కలం యోధులకు అభినందన మందారమాల పేరిట నిర్వహించిన ఆర్యవైశ్య జర్నలిస్టుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.శ్రమ ఎక్కువ.. ఫలితం తక్కువ అయినప్పటికీ సమాజం పట్ల బాధ్యతతో ఈ వృత్తికి అంకితమై పనిచేస్తున్న జర్నలిస్టులను ఆయన కొనియాడారు. వారి శ్రమను గుర్తిస్తూ.. బాధ్యతను పెంచే విధం గా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు ఆర్యవైశ్య జర్నలిస్టులందరినీ ఒక వేదిక పైకి తీసుకొచ్చి ఘనంగా సన్మానించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఆర్య వైశ్య జర్నలిస్టులు దేశం కోసం త్యాగం చేసిన మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు వారసులుగా సమాజ సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ అనేక విధాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు . కేవలం వైశ్యులకే కాకుండా సమాజంలోని అన్ని ర్గాలకు తాము సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సైన్యానికి సైతం విరాళాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతి కోసం అనేక పథకాలు చేపట్టి అమలు చేస్తున్నట్లు వివరించారు. సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. వారి సేవలను గుర్తిస్తూ కలం యోధులకు అభినందన మందారమాల కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వందలాదిగా (మిగతా వార్త 2వ పేజీలో)



# వివిధ విభాగాలను తనిఖీ నిర్వహించిన ఆలయ ఈవో

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆదివారం రోజు శ్రీ ఎస్. వెంకట రావు , ఐఏఎస్ , కార్యనిర్వాహణాధికారి భక్తుల సదుపాయవ ఖలు, దేవస్థాన భద్రత విషయమై కొండపైన, కొండక్రింద ప్రాంతాలలో బ్యాగేజీ స్క్రీనింగ్ వ్యవస్థ ఏర్పాటునకు గాను సంబందించి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, ఆలయ అధికారులు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, సీఐ యాదగిరిగుట్ట వీరితో విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా బ్యాగేజ్ కౌంటర్ల స్థాపన, వినియోగం వంటి అంశాలను పరిశీలించి, భక్తుల సౌకర్యార్థం సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి వాహనం కొండపైకి ప్రవేశించే ముందు పూర్తిగా స్కానింగ్ చేయబ డాలని భద్రతా దృష్ట్యా ఆదేశాలు జారీ చేశారు. ఇందుకోసం రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపబడుతున్నది. ఈ కమిటీ ద్వారా ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించే ప్రాంతాల్లో బ్యాగేజ్ స్కానర్లు ఏర్పాటు చేయడం ప్రతిపాదించబడింది.అలాగే వాహన పార్కింగ్ సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, కొండపైన, కొండక్రింద ప్రాం తాలలో పార్కింగ్ వ్యవస్థను మెరుగుపరచాలని సూచించారు.ఆలయంలో భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు మరింత కఠినతరం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వాహనం, ప్రతి భక్తుని ప్రవేశ సమయంలో స్కానింగ్తప్పనిసరి చేయాలని, ఏవిభాగమూ నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. అలాగే ట్రాఫిక్ సమస్యలనివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, భక్తుల రాకపోకలు సులభంగా జరిగేలా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని ఆదేశించారు.



తదుపరి, కొండపైన గల వైద్యశాలను కూడా తనిఖీ చేయబడింది. ఎల్లప్పుడూ అంబులెన్స్ అందుబాటులో ఉండేలా, అత్యవసర వైద్య సదుపాయాలు నిరంత రంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే వికలాంగులు, గర్భిణీ మహిళలు, వృద్ధ భక్తులు వంటి వారాలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని , ప్రత్యేక సౌకర్యాలు కల్పించి, వీరికి ఆలయ దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.పై ప్రకారం తక్షణం అమలు చేయవలసిందిగా సంబంధిత శాఖలకు కార్యనిర్వాహణాధికారి ఆదేశాలు జారీ చేసినారు. భక్తుల సౌకర్యం, భద్రత కోసం అవసరమైన ఏర్పాట్లు ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. భక్తుల సౌకర్యం, భద్రత దేవస్థాన ప్రదాన లక్ష్యం అని తెలియజేశారు.

# చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**వలిగొండ, మేజర్ న్యూస్:**

చేనేత రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, చేనేత కార్మి కుల సమస్యల పరిష్కారానికై ఈ నెల ఇరవై న చేనేత కమిషనర్ హైద్రాబాద్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రం నర్సిం హా, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపు నిచ్చారు. వలిగొండ మండల కేంద్రంలో ధర్నాకు సంబందించిన కరపత్రాలను చేనేతకార్మికులతో కలసి ఆవిష్కరించారు.అనంతరంవారు మాట్లాడుతూ చేనేత పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శిం చ్చారు. ఎన్నడూ లేని విధంగా నూలు రంగులు ముడిసరుకులపైనే కాక, నేసిన బట్టలపై కూడ జిఎస్టి పేరుతో పన్నులు వేసి పదేండ్ల కాలంలో మోడీ ప్రభు త్వం చేనేత రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని,అనేక సంక్షేమ పథకాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేయడమే కాక, చేనేత హైండ్లుమ్ బోర్డు కూడ ఎత్తివే సిందని అన్నారు. రాష్ట్రంలో చేనేత కార్మికులకు రుణమాఫి ప్రకటించి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తుందని, నిధులు కూడా విడుదల చేసినట్లు ప్రకటన చేసిన ప్రభుత్వం ఇప్పటికి అమలు చేయలేదని అన్నారు. నేతన్న భరోసా కాగి తలకే పరిమితమైందని, పై సమస్యలను పరిష్కారించాలని కోరుతూ, ఈ నెల



ఇరవై న జరిగే కమిషనర్ కార్యాలయం ముందు హైదరాబాద్ లో జరిగే మహా ధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకుడు గర్దాసు నర్సింహా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనం ఉపేందర్, నాయకులు దొంత శంకరయ్య, ఐటీపాముల కుమార్, బోడ ఈశ్వర్, గుంటి రమేష్, ముడిదొడ్ల శేఖర్, బోడ సౌజన్య, ముడిదొడ్ల కిరణ్ కుమార్, నర్మద, తదితరులు పాల్గొన్నారు

# లాకర్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి:మేనేజర్ బి.రాగిణి

**మునుగోడు,మేజర్ న్యూస్:**

మునుగోడు డిసిసిబి బ్యాంక్లో లాకర్ సదుపాయాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ బి. రాగిణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మునుగోడు డిసిసిబి బ్యాంకు కస్టమర్ల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని లాకర్ సదుపాయం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచుకోవడానికి మూడుసంవత్సరాల గాను ఈ సదుపాయం ఎంతో ఉపయోగ కరమని వివరించారు.అదేవిదంగా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి) ఆధ్వర్యం లో సహకార కుబేర డిపాజిట్ మహోత్సవం గత నెల 16 నుండి ఈ నెల 30 వరకు డిపాజిట్ల సేకరణ మహోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు.డిసిసిబి బ్యాంకు రైతులు, ఉద్యోగులు, వ్యాపార వేత్తలు, వృద్ధాప్య పింఛను గ్రహీతలు ప్రతిఒక్కరికి తగిన విధంగా పథకాలు అందిస్తున్నదని చెప్పారు. ముఖ్యంగా సీని యర్ సిటిజన్లకు 8.15 శాతం వడ్డీ రేటు అందిస్తున్నామని, ఇది ఇతర వాణిజ్య బ్యాంకుల కంటే ఎక్కువ అని తెలిపారు.బ్యాంకు కస్టమర్ల విశ్వాసం, సహకారం వల్లే సంస్థ వేగంగాఅభివృద్ధి సాధిస్తోందని,భవిష్యత్తులో మరిన్ని పథకాలు ప్రవేశ



పెట్టే ప్రణాళిక ఉందని తెలిపారు. కస్టమర్లు నిధులను భద్రంగా పెట్టుబడి పెట్టి, అధికవడ్డీ రాబడిపొందేలా ఈమహోత్సవం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామన్నారు.

## సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్యవైశ్య జర్నలిస్టులు తరలి రావడం పట్ల హర్షం ప్రకటించారు.వారికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు దోసపాటి వెంకటేశ్వరరావు సిద్ధ సూర్య ప్రకాష్ రావు బోడ సూర్య ప్రకాష్, గార్లపాటి శ్రీనివాసులు, సుజాత రమేష్ బాబులు ప్రసంగించారు. సీనియర్ జర్నలిస్ట్ అంజయ్య, డబ్ల్యు జేఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ చేతుల మీదుగా జర్నలిస్టులందరికీ వాసవి మీడియారత్న పురస్కారాలను ప్రదానం చేశారు.

# అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఇంజ మహేష్ మాదిగ

**రాజపేట,మేజర్ న్యూస్:**



తెలంగాణ రాష్ట్ర,ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి తుర్కపల్లి మండలం కేంద్రంలో తన నివాసంలో నిర్వహించినమహా పడిపూజ నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమంలో ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఇంజ మహేష్ మాదిగ పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జోగులాంబ పీఠాధిపతి.శ్రీ భవానంద్ స్వామీజీ, శ్రీను గురుస్వామి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## గుంతలమంగా దారి..

# పట్టించుకోని అధికారులు

**చింతపల్లి మేజర్ న్యూస్**



చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని మాల్ వ్యవసాయ మార్కెట్ కి ప్రతిరోజు వందలాదిమంది ప్రజలు వెళుతుంటారని, అదేవిధంగా వాహనాలు వెళుతుంటాయని, ప్రతిరోజు యూటర్న్ వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని వ్యాపారస్తులు పాదాచార్యులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. డివైడర్ వద్ద గుంతలు ఏర్పడి కొన్ని నెలలైనా కానీ అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని వారు అన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు ఖాయం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆలేరు బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్ ప్రచారంలోని చివరి ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఆదివారం రోజు చివరి రోజు కావడం తో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇతర ఎమ్మెల్యేలు , నేతలతో కలిసి జూబ్లీహిల్స్ లోని రహ మత్ నగర్ తో పాటు పలు డివిజన్స్లో భారీ ర్యాలీ లో పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ ప్రజల సేవకు అంకితమైన బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ని అసెంబ్లీ పంపిద్దా మని,జూబ్లీహిల్స్లో అభివృద్ధి సాధిద్దామని బీర్ల అయిలయ్య తెలిపారు.

# ఘనంగా చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి

**నూతనకల్,మేజర్ న్యూస్ః**

భారత విప్లవోద్యమ అగ్ర నాయకులు,ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి వేడుకలను మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద పార్టీ గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం పార్టీ సీనియర్ నాయకులు మందడి భూపాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శి గంట నాగయ్య,దేసోజు మధు లు పాల్గొని మాట్లాడుతూ భారత విప్లవోద్యమానికి చంద్ర పుల్లారెడ్డి దిశ,దశను నిర్దేశించిన విప్లవ చుక్కాని అని అన్నారు.దోపిడీ,పీడన, అసమానతలు రద్దు కావాలని కోరుకొని నూతన సమాజం కోసం కలలు కన్నారని అన్నారు.వారి ఆశయ సాధనలో అశేష ప్రజానీకాన్ని పోరాటం వైపు మల్లించాలని అన్నారు.నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అభివృద్దే దేశ అభివృద్ధిగా ప్రచారం చేస్తుందని తెలిపారు.దేశ సంపదను అదాని,అంబానీ లకు కట్టబేడుతుందని,అడవి సంపద ను కొల్లగొట్టడానికి ఆఫరేషన్ కాగార్ పేరుతో ఆదివాసులను, మావోయిస్టులను హత్యలు చేస్తుందని అన్నారు.రాష్ట్రములో రేవంత్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని అన్నారు.రైతు పంటను కొనుగోలు చేయడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తోందని అన్నారు. అమరవీరుల



స్ఫూర్తి తో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలపై బలమైన విప్లవ పోరాటాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముండ్ల మల్లయ్య,బాణాల వెంకట్ రెడ్డి,కూసు లింగయ్య,బోలగాని రమేష్,కూసు పంమేష్,చీమల సోమయ్య,ముప్పని సుదర్శన్ రెడ్డి,జటంగి సోమయ్య,జటంగి సౌనయ్య,కూసు ఉప్పలయ్య,పులుసు రాములు,ఉప్పునూతల కిష్టయ్య పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:**




ఈనెల 16వ తేదీన కోదాడ పట్టణంలో జరిగే ప్రగతి మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు పేర్ల మల్లమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో శిక్షణా తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో,రాష్ట్రంలో ఉన్న ఫాసిస్ట్ మతోన్మాద మనువాద పాలకులు అవలంబిస్తున్న మహిళ వ్యతిరేక విధానాల వలన మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు.ప్రతి రోజూ ఎక్కడో అక్కడ మహిళలపై అత్యాచారాలు హత్యలు సంబంధించిన వార్తలు నిత్య కృత్యమైనాయని ఆవేదన చెందారు.రాజకీయాలలో మహిళల పాత్ర, మానవ వికాసంలో మహిళల పాత్ర, శ్రామిక మహిళల విముక్తి కోసం అవలంబించాల్సిన విధానాలపై అవగాహన కోసం ఈ నెల 16వ తేదీన కోదాడ పట్టణంలో జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అందులో మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు జానీ బేగం, చాగంటి నర్సమ్మ,దాసరి లక్ష్మి,ఆలకుంట్ల శోభ, తోట మంగ, తాళ్ల సోమలక్ష్మి, మేడబోయిన లక్ష్మమ్మ , రూపాని విజయ,బోదాసు పద్మ ,వేముల రాములమ్మ ,బోదాస్ కవిత, ఓర్సు రామలీల తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు

**మేజర్ న్యూస్, పీఏ పల్లిః**



గుడిపల్లి మండలం మలిగిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమారుడు అజయ్ రెడ్డి శివ నాగ యశస్విని తో శరత్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలో బిఆర్ఎస్ నాయకులు ఒడిత్య రమేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలం అధ్యక్షులు ఎలుగూరి వల్లపు రెడ్డి మాజీ సర్పంచులు రామకృష్ణ రమ వత్తు అమృనాయక్ ఎర్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ న్యాయ సేవా దినోత్సవం

**దేవరకొండ, మేజర్ న్యూస్ః**



ఆదివారం జాతీయ న్యాయసేవా దినోత్సవం పురస్కరించుకుని దేవరకొండ న్యాయస్థానం లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయస్థానం నుండి ర్యాలీగా బయలుదేరి దేవరకొండలోని మహాలక్ష్మి వృద్ధాశ్రమంలో వృద్ధులకు సంబంధించిన వారి యొక్క హక్కులు విధివిధానాల గురించి, సీనియర్ సిటిజన్ యాక్ట్ 2007 గురించి సీనియర్ సివిల్ జడ్జ్ న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ అనిత తెలియపరచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గాజుల ఆంజనేయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సన్నాయిల ఉమామహేశ్వర్, న్యాయవాదులు కర్నాటి సురేష్, ఎండి షౌకత్ అలీ, మాడం రాములు, వనం జగదీశ్వర్, వసుకుల శ్రీను, చేనగాని అశోక్, ఎండి రియాజుద్దీన్, సబావత్ శ్రీకాంత్, జున్ను ఇద్దయ్య, బోలె సాయి, శంకర్, గణేష్, మంజునాథ్, అల్వాల్ రెడ్డి, దేవరకొండ ఎస్సై నారాయణ రెడ్డి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప పడిపూజ

**చింతపల్లి, మేజర్ న్యూస్ః**



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని గోడకండ్ల మాజీ సర్పంచ్ అంగరేకుల. గోవర్ధన్ అన్నారు. అయ్యప్ప మహా కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ పూజ కార్యక్రమం లో గురుస్వాములు మట్ట. యాదయ్య గురు స్వామి, ,మట్ట జంగయ్య గురు స్వామి , వైద్యుల ప్రవీణ్ శర్మ, కే. పరమేష్ గురుస్వామి, పుప్పాల. వెంకటేష్ గురు స్వామి, ,కిరణ్ స్వామి, ఆలయ కమిటీ చైర్మన్ కనిగిరి. గోవర్ధన్ ,వివిధ గ్రామాల నుంచి వచ్చిన అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, హనుమాన్ స్వాములు, తమ్ముడగోని. కృష్ణయ్య కుటుంబ సభ్యులు, ఉన్నారు. అదేవిధంగా కిషన్ లాల్ పాడిన పాటలు పలువురిని అలరించాయి. జంగయ్య స్వామి ,మహేందర్ స్వామి, ఉన్నారు.

## సుధాకర్ రెడ్డికి ఘన నివాళులు

**మేజర్ న్యూస్, పీఏ పల్లిః**



పీఏపల్లి మండలం తిరుమలగిరి గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ సుధాకర్ రెడ్డి మరణం మండల ప్రజలకు తీరనిలోటని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సుధాకర్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారంనాడు మరణించారు. తిరుమలగిరి గ్రామంలో ఆదివారం నాడు సుధాకర్ రెడ్డి మృతదేహానికిపూలమాలవేసి గుత్తా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి జయేందర్ రెడ్డిమాజీ ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాలువాయి వెంకట్ రెడ్డి సింగరాజుపల్లి బోయ సుధాకర్ రెడ్డి రుక్మారెడ్డి దొడ్డి లక్ష్మయ్య ఆడెపు నరసింహ అంతిరెడ్డి కుశలయ్య పాండు చంద్రారెడ్డి కోన్ రెడ్డి పద్మ విజయ రెడ్డి గాజుల సుధాకర్ సూర్యనారాయణ రెడ్డి లక్ష్మయ్య లచ్చిరెడ్డి మోహన్ రెడ్డి అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డి మృతి బాధాకరం

**మేజర్ న్యూస్, పీఏపల్లిః**



మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి మరణం ఎంతో బాధాకరమనిపీఏ పల్లి మండల ప్రజలకు తీరనిలోటని టిఆర్ఎస్ జిల్లా నాయకులు వడితే రమేష్ నాయక్ అన్నారు. తిరుమలగిరిలో సుధాకర్ రెడ్డి మృత దేహానికి రమేశ్ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి అంతిరెడ్డి వెంకటేశం ఇరుగదిండ్ల రామకృష్ణ చైతన్య వివిధపార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**మేజర్ న్యూస్, బీబీనగర్**



మండలంలోని వెంకిర్యాల గ్రామంలో చింతల కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.శ్రీ మాతృ సేవా సమితి సభ్యులు 50 కేజీల బియ్యం ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ మాతృ సేవ సమితి అధ్యక్షులు,మాజీ వార్డు సభ్యులు తలారి మల్లేష్ ముదిరాజు,ఏం సత్యనారాయణ, చింతల మహిపాల్ రెడ్డి,చిలుగు జంగయ్య,కంటే మహేష్, అనిల్, టంగుటూరి గణేష్, టంగుటూరి శివ, కాశి విశ్వనాథ్ చారి,జిల్కపల్లి అశోక్, నకీర్త శ్రీనివాస్, అరిగి లింగం,శ్రీరామ్ భాస్కర్, చింతల సురేందర్,ఉపల వెంకటేష్,సూర్పి భాస్కర్, నోముల శ్రీరాములు,యాకారి స్వామి,బూరుగుపల్లి వెంకటేష్,జంగా సాయి, చిలుగు రాజు విజయ్, చెరుకు ఎల్లేష్.గౌడ్ మీసేవ నరేష్,మర్త మహేందర్ రాజ్,ఆకుల రాజు పాల్గొన్నారు.

# ఏడాది గడిచినా రూపాయి కేటాయింపు లేదు

## స్వామివారి ఆలయంపై సీఎం రేవంత్ రెడ్డికి పట్టింపేది బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయానికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వచ్చి ఏడాది గడిచిన రూపాయి కేటాయింపు జరగలేదని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య , పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది రేవంత్ రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చి అధికారులతో సమీక్షలు జరిపి, పెండింగ్ పనులపై నివేదిక కోరారు. రూ 100 కోట్లు నిధులు కేటాయిస్తానని ప్రకటించి, ఇప్పటికీ గుట్ట అభివృద్ధికి ఒక్కరూపాయి కేటాయించడం పై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆదివారం పట్టణంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట తొలిసీఎం కేసీఆర్ రూ. 1300 కోట్ల ప్రభుత్వ ఖాజానాతో స్వామివారి ఆలయాన్ని ప్రపంచమే అబ్బురపడే విధంగా పునర్నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం ఆలయాన్ని కనీసం పట్టించుకోవడం లేదన్నారు. కొండకింద షాపింగ్ కాంప్లెక్స్ లు పెండింగ్ పనులు పూర్తి చేసి టెండర్ల వేస్తే స్వామివారి ఆదాయం పెరిగే అవకాశం ఉన్నా, ప్రభుత్వానికి మాత్రం ఆ ఆలోచన లేకపోవడం దారుణమన్నారు. కొండపైన స్వామివారి కళ్యాణమండపం, సంగీత మండపాలతో పాటు ఇంకా నిర్మించాల్సిన భవనాలు ఉన్నా, రేవంత్ రెడ్డి ఊ సేత్తడం లేదన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో మరింత అభివృద్ధి జరగాలని, ఇక్కడి ప్రాంతం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కేసీఆర్ ఆలోచిస్తే, ఇందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అనుదరులు, బినామీలు కొండపైన అడ్డదారిన కాంట్రాక్టులు చేజిక్కించుకుని భక్తులను పీడించుకుంటున్నారని అన్నారు ఎమ్మెల్యే, ఎంపీల పేరిట పీఆర్వోలుగా చెలామణి అవుతున్న 10 మంది పీఆర్వోలు దర్శనాల దందాలు చేస్తూ రోజుకు రూ. వందలు దండుకుంటున్నారని తెలిపారు.రోజుకు వందల వాహనాలను కొండపైకి అనుమతినిస్తూ డబ్బులతో జేబులను నింపుకుంటున్నారన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ కాలంలో లేనివిధంగా ఇటీవల దేవస్థాన అధికారి రామారావు ఏసీబీకి పట్టుబడ్డారంటే కొండపైన జరుగుతున్న అవినీతి ఆఅక్రమాలు ఏస్థాయిలో ఉన్నాయో ఉహించలేమన్నారు. టెండర్లు లేకుండానే స్వామివారి వస్త్రాల విక్రయాలుజరుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, పట్టణ ప్రధాన కార్యదర్శులు పేరబోయిన సత్యనారాయణ, ఆరే శ్రీధర్, నాయకులు మాటూరి బాలయ్య గౌడ్ పాల్గొన్నారు.

## దుప్పట్లు, స్వీట్లు, పంపిణీ

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :**



నార్కట్ పల్లి మండల కేంద్రంలోని వైయస్సార్ కాలనీ లో ఆదివారం రోజు శ్రీ సత్యసాయి సేవా సంస్థ వారు,మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు భాష్యం శ్రీనివాస్ రెడ్డి,ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాలనీవాసులకు దుప్పట్లు, పులిహోర,సీట్ డబ్బాలు, వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి వెంకన్న, యానాల రా%శీ% రెడ్డి, వేముల వెంకన్న, ఎస్.కె సమాదు, బోడ శంకర్, సూరబోయిన ప్రసాదు, గొలుసుల చందు, సేవా సంస్థ కమిటీ మెంబర్స్ చందా నాగలక్ష్మి, మేడిశెట్టి ఝాన్సీ, జ్యోతి, స్కందల్లా నాగలక్ష్మి, జానమ్మ, చిలువేరు అనిల్ కుమార్, సాయి తేజ, మేడిశెట్టి అంజయ్య, మండల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ..

**నూతనకల్, మేజర్ న్యూస్ః**



అయ్యప్ప స్వామి మాలాదరణ స్వాములకు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి తన నివాసంలో ఆదివారం అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, గురు స్వాములు తీగల శ్రీనివాస్ రెడ్డి,పగిళ్ల వెంకటరెడ్డి,కళ్లెం శంభారెడ్డి, ముత్యం శ్రీను,ప్రసాద్,బొడ్డుపల్లి అంజయ్య,సంపత్,తుమ్మ నరేష్, నాగం సుధీర్ రెడ్డి తదితర స్వాములు ఉన్నారు.

## యాదగిరిగుట్ట ఈవోకు వినతిపత్రం అందజేత

యాదగిరి కొండ మేజర్ న్యూస్:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆదివారం రోజు యాదగిరిగుట్ట బిజెపి ఆధ్వర్యంలో కొండపైనదేవస్థాన సమస్యల మీద ,అవినీతి మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ "శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి పవిత్ర యాదాద్రి ఆలయంలో ఇటీవల బయట పడుతున్న అవినీతి, అక్రమవ్యవహారాలు, దేవాలయ సంప్రదాయాలకు విరుద్ధంగా జరుగుతున్న ప్రక్రియలను నిలిపివేయాలని, ఆలయాన్ని రాజకీయ ప్రయోజనాల కోసంమాత్రం ఉపయోగించవద్దవద్దన్నారు. ఇక్కడ పరిపాలన గాలికి వదిలేసి, డిఈవో, ఏఈవో స్థాయి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా స్వామివారిని విదేశాలకు తీసుకెళ్లి ప్రైవేటు కార్యక్రమాలను నిర్వహించడం ప్రచారం పేరుతో నెలలు నెలలుగా విదేశాలలో ఉండటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా అర్చకులు అలా విదేశాలకు వెళ్లడం ఏంటి ..? గతంలో దేవాలయ ఉద్యోగస్తులు మీద ఎన్నో అవినీతి ఆరోపణలు వచ్చినా కూడా ప్రభుత్వం నిమ్మకి నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుంది. మొన్నటికి మొన్న ఓఅధికారి లంచంతో పట్టుబడటం ఈ యొక్క దేవస్థాన అధికారుల అవినీతికి నిదర్శనమన్నారు. దేవస్థాన కైంకర్యాల టికెట్ లు బ్లాక్ లో అమ్మే పరిస్థితికి దిగజారింది. పర్యవేక్షణలేకపోవడంతో విళ్ళ అవినీతికిహద్దే లేకుండా పోయిందన్నారు. ఈకార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు సత్యం ,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ ,పట్టణ కార్యదర్శి పలుగుల సురేష్ , దొమ్మాట ప్రభాకర్, ఆవుల సత్యనారాయణ,సీనియర్ నాయకులు ,తాళ్ల భాస్కర్ రెడ్డి ,మల్లేష్ గౌడ్ , ,బోడో బుచ్చిబాబు ,విజయ్ ,శ్రీశైలం , మెరుగు శ్రీకాంత్ ,, దేవా ,కర్రే శ్యామ్ ,సంధ ప్రవీణ్ , ప్రశాంత్,శరత్ రెడ్డి బొమ్మ నరేష్. పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః**

యాదగిరిగుట్ట మండలం మైలారిగూడెం గ్రామానికి చెందిన రైతు పసుల అయిలయ్య పాడిగేదె ఆదివారము రామాజీపేట గ్రామ శివారులో విద్యుత్ షాక్ తో మృతి చెందింది. పాడిగేద విలువ రూ. 1.50 ఉంటుందని రైతు తెలిపాడు.

## శివాలయానికి ఇత్తడి శేషఫణి బహూకరణ

**హుజూర్ నగర్ రూరల్,మేజర్ న్యూస్ :**



పట్టణంలోని శివాలయానికి పట్టణానికి చెందిన వల్లాల వీరభద్రరావు రాధా దంపతులు ఇత్తడి శేష ఫణి బహుకరించినట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి ఆదివారం తెలిపారు. మొదటగా ఆలయ సంప్రదాయం ప్రకారం గణపతి పూజ, పుణ్యాహవాచనం, కంకణ దారణ చేశారు. నూతనంగా తయారు చేయించిన ఇత్తడి నాగ పడిగకు సంప్రోక్షణ చేసి స్వామివారికి అలంకరించారు. దాతను స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రెంటాల శ్రీనివాస్ శర్మ, రవి వర్మ, దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సామాన్యులకు వజ్రాయుధం

**మేజర్ న్యూస్, నల్లగొండ:**




సమాచార హక్కు చట్టం అనేది సామాన్యులకు ఒక వజ్రాయుధం లాంటిదని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నీలా వెంకట మధు అన్నారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం నల్లగొండ జిల్లా పక్షాన చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ లో కేక్ కట్చేసి పిల్లలకు పండ్లు, బిస్కెట్లు పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు ఇది వజ్రాయుధం లాంటిదన్నారు. మన సంస్థ రాష్ట్రంలో ప్రధానంగా ఉచిత విద్య, వైద్యం ఎజెండానే ధ్యేయంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నీలం వెంకట మధు, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధం వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు బైరు రవిపాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు తథ్యం

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాజీ శాసనసభ్యులు స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు తథ్యమని మాజీ జెడ్పిటిసి, నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు కొప్పుల సైదిరెడ్డి అన్నారు. పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా హుజూర్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు జూబ్లీహిల్స్ లోని బోరబండ డివిజన్లో మాగంటి సునీతమ్మకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అరి బండి సురేష్, కిష్టపాటి అంజిరెడ్డి, సయ్యద్ అబ్దుల్ నబి,మాశెట్టి శ్రీహరి, సైదులు మాజీ ఎంపీటీసీలు సుదర్శన్, గురవయ్య, మాజీ సర్పంచ్ నాగరాజు,ఎండి మునిర్,రాజేష్,అశోక్,సతీష్, గోపి,అలీ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు, కార్యదర్శి యం.ఉషశ్రీ వారి సూచనల మేరకు భువనగిరిలోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో ఆదివారం జాతీయ న్యాయ సేవల సాక్షరత దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ బి. వెంకటేశ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ఎన్.రాజశేఖర్, సి. హెచ్ సరిత విద్యార్థులకు న్యాయ సేవ సంస్థ చట్టం నవంబర్ 9వ తేది అమలులోకి వచ్చిన సందర్భంగా భారత దేశము అంతటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ఈ చట్టం ద్వారా ప్రజలకు న్యాయ సేవలు చేరువై ఉచిత న్యాయ సేవలు అందిస్తున్నట్లు, లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం, ప్రజలకు చట్టాలపై అవగాహన మొదలగు అన్ని సేవలు ఈ చట్టం ద్వారా అందుతున్నాయని తెలిపి, పోక్సో చట్టం, మాదక ద్రవ్య నిషేధం అట్టి నేరాలపై ఉన్న శిక్షలు, విద్యా హక్కు చట్టం, బాల్య వివాహాలు మొదలగు చట్టాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో కళాశాల లెక్చరర్ పాండు,




జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సూపరింటెండెంట్ సాయిలక్ష్మి,సంస్థ సిబ్బంది నరసింహరావు, శ్రీనివాస్, రాజు, పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ లో చివరి రోజు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రచారం

**నడిగూడెం మేజర్ న్యూస్ :**



ఈ నెల 11 న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా ప్రచారంలో చివరి రోజైనా ఆదివారం జూబ్లీహిల్స్ లోని రహమత్ నగర్ లో కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రజల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. తెలంగాణలో నూతన రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, తెలంగాణ అభివృద్ధితో పాటు జూబ్లీహిల్స్ అభివృద్ధి కొరకు చెయ్యి గుర్తు మీద ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలల సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాదు జిల్లా స్థాయి అండర్ 17 క్రీడల్లో భూదాన్ పోచం పల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల హైదరాబాద్ మలక్ పేట్, కార్వాన్ కు చెందిన విద్యార్థులు క్రీడల్లో గెలుపొంది ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సందర్భంగా ఆదివారము గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.వీరిని హైదరా బాద్ మలక్ పేట,కార్వాన్ పాఠశాల ప్రిన్సిపల్ కె. వెంకట్ రావు , హరికు మార్, అజార్,హేమంత్ ,సతీష్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా ఆర్యవైశ్య వనభోజనాలు

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :**



నార్కట్ పల్లి మండలం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాసం పురస్కరించుకొని శ్రీవారిజాల వేణుగోపాలస్వామి దేవాలయం సామూహిక కార్తీకదీపం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భం గా దేవాలయ ఆవరణలో మహిళలే గీతా పారాయణం చేశారు. ఈసంద ర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాలి. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు బిల్లకంది శ్రీకాంత్,పట్టణ అధ్యక్షుడు పసునూరి (పుల్లయ్య) శ్రీనివాస్,కార్యదర్శి కందగట్ల శ్రీనివాస్,పసునూరి పాండురయ్య, చల్ల వాసుదేవ్, బండార్ రాంబాబు, పసునూరి చంద్రశేఖర్, బా శెట్టి శ్రీనివాస్, పాల్వాయి భాస్కరరావు, దోసపాటి వేణు,పబ్బతి ప్రసాదు, బండారు శ్రీనివాసులు,తడకమల బిక్షమయ్య, ఇడుపుల బిక్షమయ్య, దోసపాటి కోటేశ్వర్, పాల్వాయిప్రసాదు,కర్నాటి రమాదేవి,బిల్లగంటి గీత,కందగడ్డ పద్మ పాల్గొన్నారు.

## పల్లె దవాఖానలో వైద్యులు సమయానుకూలంగా ఉండాలి

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**




తెలంగాణ రాష్ట్రంలో పల్లె పల్లెకు వైద్యం అందించాలని గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానలో డాక్టర్లు సమయానికి రాకపోవడం, వచ్చిన సమయం కాకుండానే వెళ్లిపోవడం జరుగుతుంది అని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దయ్యాల మల్లేష్ అన్నారు. ఆదివారం డివైఎఫ్ఐ మండల కమిటి సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ఏర్పాటు చేసిన పల్లె దవాఖానలో ప్రజల రోగాలకు అవసరమైన మందులు సరిపోను లేకపోవడం, వైద్యులు సమయానికి రాకపోవడం వచ్చిన వారి సమయం ప్రకారం ఉండకపోవడం అనేది అనేక గ్రామాల్లో జరుగుతుంది. కనీసం మెడ కల్ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని వారు అన్నారు. అదేవిధంగా మారుమూల గ్రామాలకు కూడా వైద్యం అందేలా ప్రభుత్వం బాధ్యత తీసుకో వాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు మండల సహాయ కార్యదర్శి పల్లెర్ల వినోద్, గడ్డం కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక వనభోజన మహోత్సవం

**మేజర్ న్యూస్, నేరేడుచర్ల:**



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోనే నర్సాయగూడెంలో ఉన్న ఎ-1 ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన కమ్మ కార్తీక వనభోజనాల కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలోని అందరికోసం పాటుపడుతూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవాలన్నారు. కమ్మ కులాన్ని సంఘటితంగా ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమాజానికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాల్లో ముందుండాలని హితవు పలికారు.నేరేడుచర్ల పట్టణంలో 30 గుంటల స్థలాన్ని వల్లంశెట్ల కోటేశ్వరరావు దంపతులు కమ్మ కుల భవనం కోసం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి రావులపల్లి ప్రసాద్ మొట్టమొదటగా ఐదు లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు.ఉదయం ఉసిరి చెట్టు పూజతో ప్రారంభమైన కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాలు, సాయంత్రం వరకు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో సిడి రవికుమార్,మువ్వా అరుణ కుమార్,అమితినేని అమర్, రావులపల్లి ప్రసాద్, వీరమాచినేని రామకృష్ణ, సూరపనేని ప్రసాద్, చలసాని రాజీవ్, చావా సత్య ప్రసాద్, వాసిరెడ్డి సతీష్, యారవ సురేష్, నాగండ్ల శ్రీధర్, సుంకర క్రాంతి కుమార్, సుంకర ప్రదీప్తి, నిమ్మగడ్డ సుబ్బారావు, అన్నపూర్ణ, చెరుకూరు తిరుపతమ్మ, దివ్య, చిట్టిబాబు, రవి, వల్లభనేని మాధవరావు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కనగల్, మేజర్ న్యూస్:**



మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ కొనసాగింది. ఆదివారం సెలవు దినం గవ్వలతో వివిధ ప్రాంతాల నుంచి ఆలయం చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ అర్చన పూజలు నిర్వహించారు. ఆలయం ముందున్న పుట్ట వద్ద పాలు పూలు, పండ్లు సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. మరికొంతమంది భక్తులు బోనాలతో వచ్చి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. కోరిన కోర్కెలు తీరాలని ముడుపులు కట్టి మొక్కలు చెల్లించారు. ఇది ఇలా ఉంటే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ సిబ్బంది సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## గల్లంతయిన బాలిక మృతదేహం లభ్యం

**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:**



నేరేడుచర్ల మండలం సోమారం గ్రామంలో శనివారం మూసీ నదిలో సుష్మిత అనే 13 సవత్సరాల బాలిక గల్లంతయిందనే సమాచారం తెలిసినప్పటినుండి స్థానిక నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ మృతదేహాన్ని గుర్తించడానికి తీవ్రంగా కృషి చేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు బాలిక మృత దేహాన్ని బయటకు తీశారు. మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో ఎస్సై రవీందర్ ధైర్యంతో చాకచక్యంగా మృతదేహాన్ని తాడు సాయంతో బయటకు తీసుకొచ్చారు.

# మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయం

**మునుగోడు,మేజర్ న్యూస్:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయం అని మునుగోడు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం కురుమ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజల మద్దతు అప్రతిహతంగా బీఆర్ఎస్ వైపుకే ఉందని ఈ ఎన్నికలో ఘన విజయం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.మాగంటి గోపీనాథ్ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడని, పదవిలో ఉన్నా లేక పోయినా ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందు ఉండేవారన్నారు.గతంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో విస్తృతంగా అభివృద్ధి పనులు చేపట్టిన గోపీనాథ్ దంపతులు, ఈసారి కూడా ప్రజా ఆశలను నెరవేర్చగలరను ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అభివృద్ధి పనులు నిలిపివేసి ప్రజలను నిరాశకు గురి చేసిందనీ విమర్శించారు.జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన వస్తోందని తెలిపారు. ప్రతి వర్గం ప్రజలు, ముఖ్యంగా మహిళలు, యువత, వృత్తిదారులు, ఉద్యోగులు, గోపీనాథ్ కుటుంబానికి మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసం మాకు బలం. ప్రజల సేవే బీఆర్ఎస్ ధ్యేయం అని అన్నారు.



## చలమల్ల శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**మేజర్ న్యూస్, రామన్నపేట:**



యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, సిరిపురం గ్రామానికి చెందిన చల్లమల్ల శ్రీనివాస్ ఆకస్మికంగా మరణించిన వార్త తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ దురదృష్టకర సందర్భంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ సానుభూతి తెలియజేస్తు, వారి కుటుంబ సభ్యులకు బిజెపి కార్యకర్తలు, అభిమానులు పోగుచేసిన 43,100/-రూపాయల నగదును బిజెపి సీనియర్ నాయకులు ఏళ్ళ సంజీవరెడ్డి, మునిపంపుల మాజీ ఎంపీటీసీ, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి గార్ల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెల్ల లక్ష్మీనారాయణ, రాపోలు విశ్వనాథం, బడుగు యాదగిరి (అద్వానీ), గుంటోజు కృష్ణమాచారి, అప్పం మురళి, పొట్టబత్తుల వెంకటేష్, అందె నాగమల్లేశ్వరరావు, చల్లమల్ల మల్లేష్, చలమల్ల సత్యనారాయణ, చలమల్ల గణేష్, చలమల్ల నరేష్, తుమ్మోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**మేజర్ న్యూస్, రామన్నపేట:**



యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పూస బాలనర్సింహా, పూస బాలకిషన్ లకు అత్యంత సన్నిహితుడు రుద్రాల విక్కీ జన్మదినం సందర్భంగా ఆదివారం రోజు జూబ్లీహిల్స్ ఉపేన్నికల ప్రచారంలో (బోరబండ డివిజన్) లో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిల్య ల సమక్షంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూస బాల నర్సింహ, జిల్లా నాయకులు పూస బాలకిషన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, రామన్నపేట యూత్ కాంగ్రెస్ ఉపాధక్షులు కేస సాయి, మండల కో-ఆర్డినేటర్ కేస సందీప్, పిట్టల శివ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎస్సారెస్పీ ప్రధాన కాల్వకు గండ్లు

**మేజర్ న్యూస్, నాగారంః**



ఇటీవల రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురిసిన అకాల వర్షాలకు ఎస్ ఆర్ ఎస్ పి ప్రధాన కాలువకు, సూర్యాపేట జిల్లా నాగారం మండలం మామిడిపల్లి గ్రామ శివారు, 70 డి. కొత్తపల్లి గ్రామ,71 డిబిఎం ప్రధాన కాలువకు గండ్లు పడి కాల్వ వెంట నడిచే పరిస్థితి లేదు. వాహనదారులు రైతులు బిక్కుబిక్కుమంటూ , ప్రాణాలను ప్రాణంగా పెట్టుకొని రాకపోకలను కొనసాగిస్తున్నారు. యుద్ధ ప్రాతిపాదికన మరమతులు చేపట్టాలి. కాలువ నీటిని వదిలినప్పుడు గండ్ల ద్వారా కాలువ నీరు బయటకు వచ్చి పంట పొలాల తో పాటు , గ్రామాలకు ముంపు ప్రమాదం ఉంది. అని ప్రజలు, రైతులు భయాందోళన చెందుతున్నారు. వాహనదారులు, పాదాచాలు నడవలేని పరిస్థితి ఉన్నది. వాహనదారులు నిర్లక్ష్యం వహిస్తే వాహనంము తో సహా గండ్ల నుండి కాలువ లోకి పోయే ప్రమాదం ఉన్నది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గండ్లను పూడ్చి మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరారు.

## సుధా బ్యాంక్ ఎన్నికలు ఏకగ్రీవం

**మేజర్ న్యూస్,సూర్యాపేట ప్రతినిధిః**

సుదాబ్యాంక్ నూతన కమిటీ నీ సూర్యాపేట హెడ్ ఆఫీస్ భవనం లో నిర్వహించిన సుధా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల అధికారి మురళీ రమణ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ గత పది రోజులుగా కొనసాగి ప్రశాంతంగా ముగిసింది. బ్యాంక్ చైర్మన్ గా మీలా మహదేవ్ ,వైస్ చైర్మన్ గా కక్కిరేణి చంద్ర శేఖర్ ,ఎన్నికైనారు. గత పాలకవర్గంలో ఉన్న డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్, డాక్టర్ మీలాసందీప్. అడ్వకేట్ ఏపూరి శ్రవణ్ కుమార్, బాణావత్ సుజాత, తిరిగి ఎన్నిక కాగా ,కొత్తగా అప్పం శ్రీనివాస్ , డాక్టర్ మిన్నా విజయలక్ష్మి, పటేల్ నరసింహారెడ్డి,తోట శ్యాంప్రసాద్ ,అనంతుల శారద, ఎన్నికయ్యారు. ఎన్నికైన పాలకవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. గత ఏడుసార్లుగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సహకార బ్యాంకుల చరిత్రలో ఒక రికార్డుగా ఎన్నికల అధికారి చెప్పుకొచ్చారు. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ బ్యాంకు యొక్క పనితీరు బ్యాంకు అందిస్తున్న ఉత్తమ సేవల ఫలితంగా సుధాబ్యాంక్ పట్లవాటాదారులలోను ఖాతాదారులలోనూ అచంచలమైన విశ్వాసం ఉందని, ఈ ఎన్నిక ద్వారా తేటతెల్లమైనట్లు పేర్కొన్నారు. వాటాదారులందరూ ఈ ఎన్నికల ద్వారా మాపై ఉంచిన విశ్వాసాన్ని మరిన్ని మెరుగైన ఫలితాలతో నిరూపించుకుంటామని పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు.

## గ్రామంలో అభివృద్ధి గోడపత్రికలు

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**



ప్రజా పాలనలో చౌటుప్పల్ మండలానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాల గోడ పత్రికలు చిన్న కొండూరు గ్రామంలో అంటించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బక్క కిషన్ ,ప్రధాన కార్యదర్శి తీగుల బాలరాజు, పార్టీ సీనియర్ నాయకులు దోర్నాల బిక్షపతి, బక్క రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాహనుమాన్ గాయత్రి మహాయజ్ఞం

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్ః**



గుర్రంపోడ్ మండలం తేనెపల్లి తండాలో ఆదివారం తండాలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో మద్దిమడుగు పీఠాధిపతి హనుమాన్ దీక్ష వ్యవస్థాపకులు కేతావత్ జయరామ్ గురుస్వామి, మద్దిమడుగు ఆలయ ప్రధాన అర్చకులు శివార్చకం వీరయ్య గురు స్వామి ల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ హనుమాన్ గాయత్రి మహా యజ్ఞం నిర్వహించి ఆలయం ముందు ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేశారు.అనంతరం మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆంజనేయ, అయ్యప్ప,దత్తాత్రేయ, స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వడిత్య నాగరాజు గురుస్వామి,వెలుగు యాదయ్య గురుస్వామి,రంజా నాయక్ గురుస్వామి,వడిత్య యాదగిరి గురుస్వామి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పత్తి రైతు ఇటికాల ఉపేందర్ రెడ్డి ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా సాగు చేసిన పత్తి పంట పూర్తిగా నష్టపోయింది.పంట నష్టంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతు, అప్పులు తీర్చే మార్గం లేక మానసికంగా కృంగిపోయి బలవన్మ రణంకు పాల్పడిన విషాద ఘటన ఇటీవల చోటుచేసుకుంది.ఈ ఘటన తెలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి శనివారం రైతు కుటుంబాన్ని పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,ఓక లక్ష 1,00,000 రూపాయలను ఆర్థిక సహాయం ప్రకటించారు. అలాగే పిల్లల విద్యకు తాను భవిష్యత్తులో పూర్తి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.

# సమాజంలో చైతన్యం కలిగించేవే రచనలు

## డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ అపురూప అమెరికా పుస్తకావిష్కరణ సభలో వక్తలు

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**

సమాజంలో రచనలు చైతన్య కలిగించే విధంగా ఉండాలని పలువురు వక్తలు అన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ రచించిన అపురూప అమరిక పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్ ఎస్ కే ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు హాజరైన పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజంలోని మంచి చెడులను ఎప్పటికప్పుడు రచనలను రచనలు ఎత్తిచూపాలని అన్నారు. రచయితలపై ఎంత గురుతరమైన బాధ్యత ఉందని సమాజాన్ని మంచి వైపుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ గేయ రచంయితగా వ్యాస రచయితగా అనేక అద్భుతమైన రచనలు చేస్తున్నారని అన్నారు. అపురూప అమెరికానే పుస్తకం ద్వారా అమెరికాలోని అనేక అంశాలను ఆయన వివరించారని అన్నారు. మానవ సంబంధాలతో పాటు అమెరికాలో ఉండేటటువంటి అనేక కోణాలను ఆయన స్పృశించారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కస్తూరి లక్ష్మీనారాయణ రచన వ్యాసాన్ని అభినందించారు. లక్ష్మీనారాయణ కుమారులు, కూతురు కూడా ఆయన అడుగు జాడల్లో ముందుకు నడుస్తూ వస్తున్నారని అన్నారు. వీరి కుటుంబంలో ఎక్కువ మంది డాక్టర్లు ఉన్నారని ఇటు వైద్యులుగా సమాజసేవకులుగా ఎంతో అద్భుతమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. తండ్రి మాటను అనుసరిస్తూ వారి పిల్లలు కూడా ఇదే రకంగా అనేక రకాల సేవా కార్యక్రమాల్లో ముందుకు కొన సాగడం తండ్రికి తగ్గ పిల్లలు అనిపించుకోవడం చాలా మంచి విషయమని అన్నారు. అనంతరం పుస్తక రచయిత డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇటు వైద్యరంగంలోసేవలందించడంతోపాటు సాహిత్య రంగంలో కూడా ముందుకు కొనసాగుతున్నారని అన్నారు. అందరి అభిమానంతో ఆదరణతో తాను రచయితగా మున్ముందు మరిన్ని రచనలు చేసేందుకు కృషి చేస్తున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా రచయిత లక్ష్మీనారాయణ తన పుస్తకాన్ని దేవసాని



సుదర్శనం వజ్రమ్మ దంపతులకు అంకితం ఇచ్చారు. ఈ సందర్భంగా రచయితను పలువురు సాహితీవేత్తలు స్థానికులు వివిధ రంగాల ప్రముఖులు శాలువాలతో సత్కరించి అభినందించారు. డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ ను యాదగిరిగుట్ట రచయితలు, జర్నలిస్టుల పక్షాన యాదగిరి న్యూస్ ఎడిటర్ కైరం కొండ ప్రవీణ్ కుమార్ ప్రముఖ న్యాయవాది కొన్ని వెంకటేష్ సీనియర్ జర్నలిస్టు పుట్ట హనుమంతు జర్నలిస్టులు హరిబాబు, అమర్నాథ్ తదితరులు డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ ను ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాలతో సత్కరించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో పలువురు సాహితి ప్రియులు రచయితలు డాక్టర్ కె ఎల్ ఎన్ ప్రసాద్ డాక్టర్ మైథిలి, ముఖ్యఅతిథి పి. నరసింహారావు అధ్యక్షులు తెలంగాణఆల్ సీనియర్‌సిటిజన్ అసోసియేషన్, సభాధ్యక్షులు ఆచార్య మసన చెన్నప్ప పూర్వాధ్యక్షులు తెలుగు శాఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం, పుస్తక సమీక్ష డాక్టర్ పాండాల మహేశ్వర్, గౌరవ అతిథి డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, ఆత్మీయ అతిథులు కే రామచంద్రారెడ్డి తెలుగు పండిట్, వాకిటి రామ్రెడ్డి, గజేంద్రుల సుదర్శనం, నక్క శ్రీనివాస్, సోమ సీతారాములు, రాచర్ల సత్యనారాయణ, వందన సమర్పణ సోకం వేమన కృష్ణ జర్నలిస్టు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో యునాని హాస్పిటల్

## వైద్యుల నామమాత్రపు డ్యూటీలతో మరుగున పడ్డ వైనం

**మర్రిగూడ, మేజర్ న్యూస్:**

వైద్యం అంటే ఇంగ్లీష్ మందులే కాదు. ఆయుర్వేదిక్, హెూమియోపతి లాంటివి మాత్రమే ప్రజల్లోకి వెళ్తున్నాయి. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన అతి ప్రాచీనమైన యునాని వైద్యం ఒకప్పుడు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. మానవ శరీరానికి ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ కలిగించని యునాని వైద్యం మండలంలోని శివన్నగూడలో గత యునాని డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల హాస్పిటల్ మూసే పరిస్థితి తీసుకొచ్చారు.. ఉదయం 10 గంటలకు వచ్చి 12 గంటలు దాటితే డాక్టర్లు వెళ్లిపోతున్నారు. ప్రభుత్వ జీతం లక్షల్లో తీసుకుంటూ ఇలా ప్రైవేట్ సేవలకు కక్కుర్తి పడి మండలంలో యునాని హాస్పిటల్ చిరునామానే ప్రజలు మర్చిపోయే విధంగా తయారు చేశారు అప్పటి డాక్టర్లు. శివన్నగూడలో ఉన్న యునాని హాస్పిటల్ ఒక పాత భవనం శిథిలావస్థలో ఉండడానికి డాక్టర్ల నిర్లక్ష్యపు డ్యూటీలే కారణం. యునాని వైద్యంపై మండలంలో అవగాహన కార్యక్రమాలు లేకపోవడం ఒక పెద్ద మైనస్. చరిత్ర ఆధారంగా గత ప్రాచీన అమూల్యమైన వైద్యం యునాని ఒకప్పుడు హైదరాబాద్ జంట నగరాలు జిల్లా కేంద్ర హాస్పిటల్ లో మాత్రమే పరిమితమై ఉండేది. యునాని సేవలు ప్రజలకు మరింత దగ్గరగా ఉండడం కోసం ప్రభుత్వం మర్రిగూడ మండలానికి ఒక హాస్పిటల్ కేటాయించారు. గత వైద్యులు నామ మాత్రపు డ్యూటీల కారణంగా ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత నడుమ అప్పటి తప్పించుకు తిరిగే డాక్టర్లు పారిపోయారు. హాస్పిటల్



నడుస్తుందా అనేది పక్క వీధికి సైతం తెలియదు. ఎన్నో అభ్యర్థనల ఫలితంగా హాస్పిటల్ పునః ప్రారంభానికి నోచుకోగా నేటికీ ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో యునాని వైద్యం వెళ్లడం లేదు. నిరుపయోగ బంగ్లాగా మారిన యునాని హాస్పిటల్ శిథిలావస్థలో ఉండి మరమ్మత్తుల సాయం కోసం ఎదురుచూస్తుంది. దాతలు ముందుకు వచ్చి హాస్పిటల్ రూపురేఖలు మార్చాలని పలువురు కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**

పట్టణ కేంద్రంలోని అర్బన్ కాలనీ 15 వ వార్డుకు చెందిన కోమాకుల భాను ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ కుమార్ మృతి దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయిలు ఆర్థిక సాయం అందజేశారు రాబోయే రోజుల్లో మృతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో శివ శ్రవణ్ సాయి నరసింహ వాసుదేవ్ పాల్గొన్నారు



## రాగి కళాశాలతో మహాభిషేకం

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :**



కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో భక్తి పరవశంతో పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా ఆదివారం రోజు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రధాన పూజారి భగవాన్ శర్మ ఆశ్చర్యతత్వంతో వేదమంత్రాలు నాదం ప్రతిధ్వనిగా ఆలయవంచగా శక్తులు పరవళ్ళు తొక్కింది. భగవాన్ శివుడి జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్ర దినం కావడంతో ఆలయంలో రాయికల్చర్తో మహాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం భగవాన్‌శర్మ మాట్లాడుతూ ఆరుద్ర నక్షత్ర శివాభిషేకం దర్శించుకున్న వారికి శుభ ఫలితాలు ఆయురారోగ్య సంపదలు లభిస్తాయని విశ్వాసం ఉందని పురాణంలో ఉన్నదని అని అన్నారు, ఈ కార్యక్రమంలో శివాలయంకమిటీ చైర్మన్ పుల్లంలశ్రీనివాస్ ధర్మపత్ని మంగమ్మ. వేముల మాధవి, గర్దాసు కవిత, తొలిచూరి సత్తమ్మ, గంప కవిత,దేవాలయంలో గ్రామ పెద్దలు, శివ భక్తులు, అయ్యప్ప భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

### మహా పడిపూజలో తెలంగాణ రాష్ట్ర ఆర్.టి.ఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి

**తుర్కపల్లి, మేజర్ న్యూస్:**



భక్తిశ్రద్ధలతో, ఆచరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రతి అయ్యప్ప స్వామి భక్తులకు దేవుని కృప చాలా పవిత్రమైందని, అందుకే పవిత్రమైన ధ్యానంతో ప్రత్యేకంగా ఆచరించి ప్రత్యేక పూజలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ఆర్.టి.ఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి భక్తులకు సూచించారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో కమిషనర్ ఆధ్వర్యంలో తన స్వగృహంలో బ్రహ్మశ్రీ డాక్టర్ పి ఎం మనోజ్ తాంత్రిక ఆధ్వర్యంలో పెండెం శ్రీనివాస్ గురు స్వామి, రామారావు గురుస్వాముల పర్యవేక్షణలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి హెూమం, సమస్త దేవతా ప్రార్ధన ,గణపతి పూజ, అష్టోత్తర శతనామావళి, దూపము, నైవేద్యము, కర్పూరహారతి, శ్రీ సుబ్రహ్మణస్వామి పూజ, అష్టోత్తర శతనామావళి, దూపము, నైవేద్యము, కర్పూర హారతి, శ్రీ అయ్యప్ప స్వామిపూజ, శ్రీ అయ్యప్ప స్వామి అధాంగ పూజ, అష్టోత్తర శతనామావళి, దూపము, దీపము, నైవేద్యము, హారతి, శ్రీ అయ్యప్ప స్వామి శరణు ఘోష, అయ్యప్ప స్వామికి 18 రకాల కలజశాలతో అభిషేకము, 18 రకాల పాలు, పెరుగు, నెయ్యితో అభిషేకాలు. అనంతరం పుష్పాభిషేకం, స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించి పడి పూజను నిర్వహించి పడిని వెలిగించారు. తుర్కపల్లి ప్రాంతమంతా శ్రీ అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది. అనంతరం మంత్రపుష్పం, ఆత్మ ప్రదక్షణ, భూతనాథ సోత్ర రత్నావళి, మంగళ హారతి, క్షమాపణ మంత్రాన్ని తో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి అందెశ్రీ, గురుస్వాములు పత్తిపాటి హనుమంతరావు, పత్తిపాటి ఆనంద్, రాయగిరి శ్రీనివాస్, రాచర్ల నాగరాజు, చాడ కరుణాకర్ రెడ్డి , దొమ్మాట భాస్కర్, పూడూరు శేఖర్, గురునాథ్, కనకరాజు, బో రెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి ,ధార నవీన్, రాజేష్, మున్సిపల్ రాజు, నరసింహ, బొల్లారం రవి, రాజు, రాజేష్, బాలు, సంతోష్, మంజు నాయక్, పాల్గొన్నారు